క్లుప్తంగా

ఐరిష్ విధానంలోనూ రేషన్ పంపిణీ

టంగుటూరు: వేలిముద్రలు పడని రేషన్ కార్డు దారులకు ఇబ్బంది లేకుండా ఐరిష్ విధానంతో సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తహసీల్దార్ సంజీవరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎండీయూ ఆపరేటర్లకు ఐరిష్ యంత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. జూన్ ఒకటో తేదీ నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందని తహసీల్దార్ స్పష్టం చేశారు.

108లో ప్రసవం



108 వాహనంలో ప్రసవించిన మహిళ

వెలిగండ్ల: మండలంలోని నాగులవరం గ్రామానికి చెందిన అఖిల అనే మహిళ 108 వాహనంలో సుఖ ప్రసవమైంది. తెల్లవారుజామున నొప్పులు అధికం కావడంతో బంధువులు 108 వాహనానికి సమాచారం అందించారు. కనిగిరి నుంచి వచ్చిన వాహనంలో అఖిలను కనిగిరి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో నొప్పులు అధికం కావడంతో 108 వాహనం డాక్టర్ మనోహర్ సూచనల మేరకు ఈఎంటీ గాలి శ్రీనివాస్ సుఖప్రసవం చేశారు. అఖిల పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అఖిల, ఆమె బంధువులు ఈఎంటీ శ్రీనివాస్, పైలెట్ కోటేశ్వరరావును అభినందించారు.

పొగాకు సరాసరి ధర రూ.199.91



వేలంలో పాల్గొన్న వ్యాపారులు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి సోమవారం మల్లవరప్పాడు, శివపురం, గొర్లమిట్ట, మట్టిపాడు గ్రామాల రైతులు 939 బేళ్లు తీసుకురాగా 900 కొనుగోలయ్యాయి. 39 పొగాకు బేళ్లను వ్యాపారులు వివిధ కారణాలతో తిరస్కరించారు. గరిష్ట ధర కేజీ రూ.200, కనిష్ట ధర రూ.165, సరాసరి ధర రూ.199.91 పలికింది. వేలంలో మొత్తం 23 మంది వ్యాపారులు పాల్గొన్నట్లు నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

బ్రహ్మోత్సవాల బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన



భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ రంగనాథ్

సింగరాయకొండ: పాతసింగరాయకొండలోని వరాహలక్ష్మీనరసింస్వామి దేవస్థానంలో ఈనెల 30వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను సీఐ దాచేపల్లి రంగనాథ్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఆలయ ప్రాంగణం, మెట్ల మార్గం, గ్రామంలో రథం తిరిగే వీధులు, ఎడ్ల పోటీలు నిర్వహించే ప్రదేశం తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించి పోలీస్ సిబ్బందికి సూచనలిచ్చారు. ఎస్సై మహమ్మద్ ఫిరోజ్‌ఫాతిమా, ఈఓ పి.కృష్ణవేణి, ఆలయ చైర్మన్ పామర్తి మాధవరావు, అర్చకులు ఉదయగిరి వెంకట లక్ష్మీనరసింహాచార్యులు పాల్గొన్నారు.

రేపు ఉపాధి హామీ పథకం ప్రజావేదిక

సింగరాయకొండ: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్‌పై ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ షేక్ జమీఉల్లా ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

వలంటీర్ల వ్యవస్థతో ఇళ్లకే సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్

పామూరు: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వలంటీర్లు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి పేరుప్రతిష్టలు తేవాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక అనిల్‌గార్డెన్స్‌లో సోమవారం ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అధ్యక్షతన మండలంలోని 19 సచివాలయాల పరిధిలో ప్రతిభకనబరిచిన వలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులు అందజేసి వారికి ప్రశంసాపత్రం, మెడల్స్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేడు లబ్ధిదారుల ఇళ్లకే అందుతున్నాయన్నారు. నవరత్నాల ద్వార ఒక్కో ఇంటికి నాలుగేళ్ల కాలంలో రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు లబ్ధి పొందారన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించి మన్ననలు పొందాలన్నారు. ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థను రెండు కళ్లుగా భావిస్తున్నారని, సీఎంకు వలంటీర్ల పట్ల ఎనలేని విశ్వాసముందని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినతరువాత వలంటీర్లను సైతం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారనే ప్రగాఢవిశ్వాసముందన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

టీడీపీకి వచ్చే ఎన్నికలే చివరివి

రానున్న అసెంబ్లీ ఎన్నికలు టీడీపీకి చివరి ఎన్నికలని, నయవంచక టీడీపీని భూస్థాపితం చేసేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే బుర్రా అన్నారు. టీడీపీ నాయకుల ఎన్నికల వాగ్దానాలు, హామీలు నమ్మవద్దని, గతంలో వారు అధికారంలో ఉన్న సమయంలో ఆ పథకాలు ఎందుకు అమలుచేయలేదని నిలదీయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, యాదాల వెంకట సాయికిరణ్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, ఈఓఆర్డీ బ్రహ్మనందరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, ఎంపీటీసీలు అబ్దుల్, చెనికల శ్రీను, పోలినేని శ్రీను, రాఘవేంద్ర, గుర్రం వెంకటేశ్వర్లు, బి.మార్కు, షేక్.జమీలా, చల్లా సుబ్బారావు, శ్రీరాం శ్రీను, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఓ.ఏడుకొండలు, గోవిందయ్య, ఇస్మాయిల్, చప్పిడి అజయ్, నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లిలో సోమవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ 15 మంది వలంటీర్లకు అవార్డులు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ చేస్తున్న కృషిని కొనియాడారు. అలాగే పోలినేనిచెరువు సచివాలయంలో వలంటీర్లను సత్కరించారు. అయ్యవారిపల్లి సర్పంచ్ దేగ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కొండల్‌రావు, చెన్నుబోయిన శ్రీనివాసరావు, యాళ్ల శివకుమార్‌రెడ్డి, మార్తారు ఓబులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు: వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా గుండ్లపాలెం, అమ్మవారిపాలెం, పరకొండపాడులో వలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ పులి రమేష్, జెడ్పీటీసీ కోర్సిపాటి బాపిరెడ్డి, ఎంపీడీఓ చంద్రసేన్‌లు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చేస్తూ సంక్షేమ సారథులుగా నిలుస్తున్న వలంటీర్లు సేవలు అమోఘమన్నారు. గుండ్లపాలెం గ్రామానికి చెందిన లావణ్యకు సేవా రత్న అందుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం మూడు గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న 36 మంది వలంటీర్లను సన్మానించారు. సర్పంచ్ కొండయ్య, సుధాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కిషోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీసీపల్లి: స్థానిక స్త్రీ శక్తి భవనంలో మంగళవారం వలంటీర్లకు వందనం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డీవీ రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్ పాల్గొంటారని, మండలానికి చెందిన వలంటీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

హనుమంతునిపాడు: సచివాలయాల వ్యవస్థలో పనిచేస్తున్న వలంటీర్లు ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తుంపుగా సేవామిత్ర, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాలు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ దేశంలో ఎక్కడా లేవన్నారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు సంక్షేమ పథకాలను అర్హులకు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలు సూచించిన వారికే సంక్షేమ పథకాలు అందేవని, కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేలు ఇంటికే వస్తున్నాయన్నారు. అనంతరం వలంటీర్లకు అవార్డులు అందజేసి సన్మానించారు. పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైఎస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, వైఎస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, ప్రచార కమిటీ అధక్షులు పిచ్చిరెడ్డి జి.వెంకటేశ్వరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేశపోగు గురుప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



వలంటీర్లను సన్మానించి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా



సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న అశోక్‌బాబు

వలంటీర్ల సేవలకు దేశవ్యాప్తంగా ప్రశంసలు

కొండపి: రాష్ట్ర ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వలంటీర్లకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా స్థానిక సచివాలయంలో సోమవారం సాయంత్రం కొండపి, కట్టావారిపాలెం గ్రామాల పరిధిలోని వలంటీర్లకు అవార్డులు ప్రదానం చేసి సన్మానించారు. అశోక్‌బాబు మాట్లాడుతూ.. వలంటీర్ల సేవలు వెలకట్టలేనివన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న యువకులు సైతం వలంటీర్లుగా సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. జగనన్న ఆకాంక్షల మేరకు వలంటీర్లు పనిచేస్తుండటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య, పీఆర్ డీఈ జె.రవిబాబు, ఏఈ ప్రసాదరావు, వైస్ ఎంపీపీ ఆర్.కోటరాజు, కార్యదర్శి బి.అంకయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు ఆరికట్ల కోట్లింగయ్య, హరినారాయణ, గొట్టిపాటి మురళి, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, ఆర్.రాజీవ్‌చౌదరి, చిన్నాబ్బాయి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సేవా పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



అయ్యవారిపల్లిలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీడీఓ



గుండ్లపాలెంలో పురస్కారాలు అందుకున్న వలంటీర్లతో జెడ్పీటీసీ

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

● ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సీడీపీఓ పి.సరోజని అధ్యక్షతన బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిషేధ చట్టం 2006, జీఓ ఎంస్ 13 పై నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులతో అవగాహన, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రభుత్వం బాలల హక్కుల పరిరక్షణకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ పిల్లలను బాగా చదివించాలన్నారు. విద్యతోనే సమాజ మార్పు, అభివృద్ధి, ప్రగతి సాధ్యమవుతుందన్నారు. పేద వర్గాల్లో విద్యాభివృద్ధికి, ఉన్నత విద్యకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. క్షేత్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు బాల్య వివాహాల నిర్మూలనలో భాగస్వామ్యులు కావాలన్నారు. వార్డు, గ్రామ స్థాయిలో ప్రజా ప్రతినిధులు బాల్య వివాహాలను నివారించడంలో అధికారులతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టంపై, అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం కమిటీలకు చైర్మన్లుగా ఉన్న గ్రామ సర్పంచ్‌లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, గాయం సావిత్రి, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, లక్ష్మీకాంతంరెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ కె.సృజన, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, ఎంపీడీఓ జె.మల్లికార్జునరావు, ఎంఈఓలు, పెద్దిరాజు, జె.ప్రసాద్‌రావు, మెప్మా టీఎంసీ రఘు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మెగా క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ దివ్యాంగ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 26న స్థానిక వైఎస్సార్ భవన్‌లో జరిగే కృత్రిమ అవయాల పంపిణీ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవనలో క్యాంప్ కరపత్రాలను ఎమ్మెల్యే విడుదల చేశారు. పార్టీ దివ్యాంగ విభాగ జిల్లా అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో దివ్యాంగులకు సంబంధించి గత నెల 5న కొలతలు తీసుకున్నామని, వారందరికీ క్యాంప్‌లో పరికరాలు అందచేస్తామని తెలిపారు. కృతిమ అవయవాలు, ట్రైసైకిల్స్, వీల్‌చైర్స్ కావాల్సిన దివ్యాంగుల వివరాలు నమోదు చేసుకోవాలని, వారికి కూడా అందచేసేందుకు కృషి చేస్తామన్నారు. క్యాంప్‌కు వచ్చే దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, వైకల్యంతో ఉన్న నాల్గు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తప్పక తీసుకురావాలని కోరారు. ఎంఈఓ జె.ప్రసాద్‌రావు, పాట్టిళ్ల మాలకొండయ్య, భారతీ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మేనల్లుడు ఎస్‌కే షరీఫుద్దీన్ వివాహ రిసెప్షన్ వేడుకల్లో సోమవారం రాత్రి ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించి షాదీముబారక్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

టీచర్ల బదిలీల జీఓలో మార్పులు చేయండి

● ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డికి వైఎస్సార్ టీఎఫ్ విజ్ఞప్తి



ఎమ్మెల్సీ పర్వతరెడ్డితో వైఎస్సార్ టీఎఫ్ నాయకులు

సింగరాయకొండ: ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి విడుదలైన జీవోలో కొన్ని మార్పులు చేసి న్యాయం చేయాలని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డికి వైఎస్సార్ టీఎఫ్ నాయకులు కేశవరపు జాలిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం రాత్రి స్థానిక అమృత బీఈడీ కాలేజీకి వచ్చిన ఎమ్మెల్సీని వైఎస్సార్ టీఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలివారు. యూనియన్ నాయకుడు జాలిరెడ్డి మాట్లాడుతూ.. రేషనలైజేషన్‌కు గురయ్యే ఉపాధ్యాయులు పాయింట్ల విషయంలో గరిష్టంగా ఎనిమిదేళ్లు నిండిన వారికి వచ్చే పాయింట్లకు మించి ఉండరాదని, ఎయిడెడ్ ఉపాధ్యాయులు ఎవరైతే ప్రభుత్వ పాఠశాలల్లో చేరి రేషనలైజేషన్‌కు గురయ్యారో వారికి గరిష్టంగా 8 సంవత్సరాల పాయింట్లు కేటాయించి బదిలీలకు సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన పర్వతరెడ్డి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జీవోలో మార్పులకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.

వైభవంగా కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట



స్వామి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుర్రా, నేతలు

పామూరు: మండలంలోని సుబ్బక్కపల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయంలో కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్వామి మూలవిగ్రహ, ఉత్సవమూర్తులకు అర్చకులు రమేష్ ఆధ్వర్యంలో విశిష్ట పూజలు చేసి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్, స్థానిక నాయకులు గ్రామోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. బుధవారం స్వామివార్ల విగ్రహప్రతిష్ట, శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పరమేశ్వరరావు, గుంటుపల్లె చెంచురామయ్య, పావులూరి ఆదినారాయణ, దగ్గుల వెంకటేశ్వరెడ్డి, కొల్లూరి రవికిరణ్‌శర్మ, ఖాదర్‌బాషా, పోకా నాయుడు, దేవస్థాన కమిటీ, భక్తులు పాల్గొన్నారు.

నేమ్ బోర్డులు లేవు.. మొక్కలు లేవు!



మాట్లాడుతున్న డీఆర్పీ కరుణాకర్‌బాబు

సింగరాయకొండ: ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ నేపథ్యంలో సింగరాయకొండ పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్పీ జె.కరుణాకర్‌బాబు మాట్లాడుతూ.. 2022–23 ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో 158 పనులకు సంబంధించి రూ.86.28 లక్షల వ్యయంతో పనులు చేపట్టారని వెల్లడించారు. తొమ్మిది పని ప్రదేశాల్లో వివరాలు తెలిపే బోర్డులు లేవన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కింద 400 మొక్కలు నాటితే 150 మొక్కలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. అయితే మొక్కలకు ఎంత ఖర్చు పెట్టింది, ఎంత నష్టం జరిగిందనే వివరాలు మాత్రం డీఆర్పీ తెలియజేయలేదు. ఎర్రకుంట, కొండ్రాజుకుంట వద్ద పనులకు సంబంధించి కూలీల హాజరుపట్టికలో దిద్దుబాట్లు ఉన్నాయన్నారు. గ్రామంలో 2,822 జాబ్‌కార్డులు ఉండగా 1,454 మందికే పని కల్పించినట్లు చెప్పారు. ఏపీఓ సీహెచ్ వి.సుధాకరరావు, పంచాయతీ కార్యదర్శి షేక్ సైదులు, ఎంపీటీసీ షేక్ షకీలా, ఫీల్డ్ అసిస్టెంట్ కొండలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



పెదకండ్లగుంటలో వలంటీర్లను సన్మానిస్తున్న అశోక్‌బాబు, సర్పంచ్ సత్యన్నారాయణ



పెదకండ్లగుంటలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వరికూటి అశోక్‌బాబు

కొండపి: రాష్ట్ర ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి తిరిగి జగనన్నను మరోమారు ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు విజ్ఞప్తి చేశారు. కొండపి మండలంలోని పెదకండ్లగుంట గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం, వలంటీర్లకు వందనం కార్యక్రమాల్లో అశోక్‌బాబు పాల్గొన్నారు. పెదకండ్లగుంట, పెరిదేపి, నేతివారిపాలెం గ్రామ సచివాలయాల పరిధిలోని వలంటీర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. తొలుత పెదకండ్లగుంటలో సర్పంచ్ భువనగిరి సత్యనారాయణ ఆధ్వర్యంలో అశోక్‌బాబుకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఎడ్లబండిపై ఊరేగించి, శివాలయంలో పూజల అనంతరం సత్కరించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, కొండపి జెడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి అరుణకుమారి, గ్రామ సర్పంచ్ భువనగిరి సత్యన్నారాయణ, ఎంపీటీసీ సభ్యుడు బొల్లా సుబ్బారావు, పోకూరి కోటేశ్వరరావు, ఇలవర వైఎస్సార్ సీపీ నాయకుడు పర్చూరి శ్రీనివాసరావు, ఆయా సచివాలయాల కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.